అగ్రకులం అహంకారానికి మాస్టారి నిర్ణయం మారిందా?

# వి.కె. చైతన్య కధ

# ధర్మో రక్షతి రక్షితః

రాత్రి పదకొండు దాటిపోయి... పన్నెండుకి దగ్గరయ్యిపోతోంది సమయం!

హాస్పిటల్ అంతా నిశ్శబ్దంగా ఉంది... స్పెషల్ రూమ్స్ ఉన్న వార్డు మరీనూ... ఏ మాత్రం శబ్దం లేదు. మంచంమీద తెల్లని కాటన్ దుప్పటి మెత్తని ముసుగు క్రింద అప్పుడప్పుడే నిద్రలోకి జారిపోతున్నాడు... సిద్ధు!

నిద్ర గాఢత్వంలో మూలుగుతున్న సిద్ధూని గమనిస్తూనే... మధ్య... మధ్యలో కిటికీలోంచి బయటకు చూస్తున్నారు మూర్తిగారు.

ఐదు నిముషాలు... పదినిముషాలు...

ఒకదానివెంటొకటిగా హాస్పిటల్ టవర్ మ్రోగించిన పన్నెండు గంటల శబ్దాలు! సిద్ధు పూర్తిగా నిద్రలోకి జారిపోయినట్టు... మెల్లగా రిథమిక్‌గా వినిపిస్తున్నాయ్ ఉచ్ఛ్వాస నిశ్వాసల... చప్పుళ్ళు!

కిటికీ దగ్గర కూర్చున్న మూర్తిగారు లేచివచ్చి మెల్లగా డెస్కులోంచి డైరీ తీసుకొని తిరిగి కిటికీ దగ్గరే కూర్చున్నారు.


ఆ డైరీ పట్టుకున్న మూర్తిగారి చేతివేళ్ళ చివర్లు చిన్నగా కంపిస్తోన్నాయ్! గుండెల్లో ఉవ్వెత్తున ఎగిసిపడే కెరటాల్లాంటి ఉద్వేగం.

..

త్వరగా డైరీలో ఏం ఉందో చదవాలని ఊపిరి సలపనివ్వని ఆతురత...

అది ఇప్పటి డైరీ కాదు...

అసలు అది డైరీ కూడా కాదు... డైరీలా ఉపయోగించుకున్న వో నోట్ బుక్.... ఎప్పుడో ముప్పయి సంవత్సరానాటిది...



మూసిపోయిన నీలంరంగు కవరు బూడిద రంగులో కనిపిస్తోంది...

త్వర — త్వరగా పేజీలు తిప్పారు మూర్తిగారు... చాలా పేజీలు ఖాళీగానే ఉన్నాయ్... మసక బారిపోతున్న ఇంకు పెన్నుతో వ్రాసిన అక్షరాల్ని... అక్షరమక్షరాన్ని కూడబలుక్కుంటూ చదువుకుంటున్నారు మూర్తిగారు...

## 4.8.1959

మామయ్య 'అనాథశరణాలయంలో ఉంచుతాను వివరాలు చెప్పమంటే', 'లేదు మా ఇంట్లోనే ఉంచుకుంటాము...' అని స్వయంగా ఇంటికి వచ్చి వన్నివ్వాళ మూర్తి మాస్టారు — వాళ్ళింటికి తీసుకు వచ్చారు.

మాస్టారుగారి నాన్నగారు, వారి అన్నయ్యగారు పెద్ద గొడవ చేశారు... "హరిజనుల — పిల్లవాణ్ణేమిటే మన ఇంట్లో పెట్టుకోవడం ఏమిటే...?" అని చాలా పెద్ద గొడవే అయ్యింది...

"మనిషి కనీస ధర్మాన్ని నిర్వర్తిస్తున్నాను. .. అంతేకాని అగ్రకులం వాడా హరిజనుడా — అని చూళ్ళేదు..." అంటారు మాస్టారు..

నన్ను ఇంట్లోంచి పంపెయ్యమన్నారు. ఎల్లాంటి పరిస్థితిలోనూ నా నిర్ణయానికి తిరుగులేదు... అని నిక్కచ్చిగా చెప్పారు... మాస్టారు..

సాయంత్రం మాస్టార్ని అమ్మగార్ని దొడ్లో ఇంట్లో వేరుగా ఉండమన్నారు. అయినా మాస్టారు నిర్ణయం మార్చుకోలేదు. ..

మాస్టారూ నే వెళ్ళిపోతానండీ అన్చెప్పాను...

వద్దురా కన్నయ్యా! ఈ ప్రపంచం... ప్రపంచం మొత్తం ఎదురు తిరిగినా చేరదీసిన నిన్ను తిరిగి పంపే ప్రసక్తే లేదు... అయినా కన్నయ్యా...

"నపీదన్మపి ధర్మేణ మహోధర్మే వివేశ యేత్—

అధార్మికాణాం పాపనామాతు పశ్యనిన్వ పర్యస్...!!"

దీన్ని శ్లోకంగా పరిగణించమునేను... ప్రతి మనిషి జీవితానికి కావాల్సిన ముఖ్యమైన జీవన సూత్రంగా పరిగణిస్తాను. తోటి మనిషిని రక్షించే గుణం... తనని తను సంస్కరించుకునే మార్గం దీన్లో ఉన్నాయి..

జ్ఞాపకం పెట్టుకో, అని గుండెలకి హత్తుకున్నారు.

ఎప్పుడో ఊహతెలీక ముందు అమ్మ పెట్టుకునుంటుంది పొత్తిళ్ళల్లో నన్ను... నాన్న పొదువుకుని ఉంటాడు గుండెల్లో...! మళ్ళీ అలాంటి ఆప్యాయత, అనురాగం తిరిగి ఇవ్వాళ... ఇలా!

—కన్నయ్య

## 20.7.1961

నేనివ్వాళ స్కూల్ ఫైనల్ ఫస్టుక్లాసులో పాసయ్యాను. అమ్మగారు నానోటినిండా పంచదార పోశారు.

నాకెందుకో... కళ్ళల్పోకి నీళ్ళొచ్చాయి. ఒంగి అమ్మగారి పాదాల్ని కళ్ళకి అద్దుకున్నాను. "ఒద్దురా కన్నా.. నేన్నీకు అమ్మని...." అంటూ భుజాలు పట్టుకుని లేవదీసి నుదురుమీద ముద్దుపెట్టుకున్నారు.

ఎంత చల్లగా వుంది...?!

ఊహు...

ఆప్యాయతలో అమృతం కలిపిన చల్లని ముద్దా....?! దేవతలాంటి... కాదు, కాదు, అమ్మలాంటి అమ్మగారు చల్లగా నూరేళ్ళు బ్రతకాలి...!!

—కన్నయ్య

## 1.8.1961

"మాస్టారూ...! చలపతిగారి మిల్లులో

లెక్కలు వ్రాయడానికి నన్నడిగారు. నెలకి వందరూపాయిస్తారటండీ..." అంటే మాస్టారు ఎంత బాధపడిపోయారు? వద్దురా కన్నా! నీ కోసం కాలేజీ అప్లికేషన్లు తెప్పిస్తున్నాను... తప్పనిసరిగా పై చదువులు చదువు... తర్వాత డాక్టర్ చదువు. నా రక్తం దారపోసైనా నిన్ను చదివిస్తాను... అన్నారు మాస్టారు.

మాస్టారు మనిషా... దేవుడా...?!

కన్నవాళ్ళనుంచే కాదు... తోబుట్టువుల్నుంచి నాకోసం దూరముగా ఉంటున్నారు మనిషికి తన బంధువులు కావాలి...

దేవుడికైతే... మనుష్యులందరూ కావాలి ... మరి మాస్టారు దేవుడేగా....?!

—కన్నయ్యా

కొన్ని ఖాళీ పేజీలు...

ఏవో అర్ధంగాని లెక్కలు.

తర్వాత మళ్ళీ....

16.8.1961

ఇవ్వాళ ఊళ్ళోంచి దూరంగా ఈ పట్నపు హాస్టలు కొచ్చేస్తుంటే... ఎంత చదువుకోసం అయినా అమ్మానాన్న లేనిలోటు కనిపించనివ్వని... మాస్టార్ని, అమ్మగార్ని వొదిలి వొచ్చేస్తుంటే... బాధ! మాస్టారు నాకు స్కాలర్‌షిప్ ఏర్పాటుచేశారు. హాస్టల్ ఏర్పాటుచేశారు. చదువుకి ఎలాంటి సమస్యా లేదు.

బాగా చదవాలి...

పైకి... పై...పైకి ఎదిగిపోవాలి! పెద్దయ్యాక మాస్టార్ని, అమ్మగార్ని పువ్వుల్లో పెట్టుకుని — చూసుకోవాలి — స్వప్న తల్లికి మంచి మొగుణ్ణి తేవాలి....

—కన్నయ్య

అయ్యిపోయింది.

ఇంక ఆ నోటు పుస్తకంలో పేజీలన్నీ కాళీగానే ఉన్నాయ్.... చేతులమధ్య డైరీని అప్రయత్నంగానే మూసివేశారు... మెల్లగా. .. అంతే అప్రయత్నంగా మూర్తిగారి గుండె కవాటాలు తెరుచుకున్నాయ్...

"ఏడి... కన్నయ్యా... ఏడి... ఏడి..."



అంటూ!

"కన్నయ్యా... కన్నయ్యా...!!" గుండె ల్లో పలవరింతలు.

తిరిగి ఎన్నాళ్ళు... ఎన్నేళ్ళ తర్వాత...! ?

డైరీలో చివరి పేజీలా... హాస్టల్‌కి వెళ్ళడమే... ఆ తర్వాత పాలుగైదు నెలలు ఉత్తరాలు వ్రాశాడు. ఆ తర్వాత కాలేజీనుంచి టి.సి తీసుకుని ఎటో వెళ్ళిపోయాడని తెలిసింది. తిరిగి ఇలా... ఇన్నేళ్ళ తర్వాత...!

అదీ ఈ డైరీ...!

"..."

ఈ డైరీ డాక్టర్‌గారి దగ్గరికెలా వచ్చింది ?

కన్నాకి డైరీ వ్రాసే అలవాటుందా?

ఉందేమో! ఉందనడానికి మారుశాతం నిజంలా... ముత్యాల్లాంటి అక్షరాలు సాక్ష్యం.. ఆ అక్షరాల్లోని భావకత్వం సాక్ష్యం...!

దెబ్బయిలో పడ్తొన్న మూర్తిగార్ని... ఓ ఉద్వేగపు... ఊపేస్తోందనుకుంటాను... ఆ కుర్చీలో కూర్చోలేకపోయారు... లేచి గదిలో పచార్లు మొదలుపెట్టారు.

తెరలు — తెరలుగా చీకటి తాలుకు గాఢత్వం కరిగిపోతోంది.

కన్నయ్యా జ్ఞాపకాల నేపథ్యంలోనే... రాత్రి తాలూకు ఘడియలు చక... చకా కదిలిపోతున్నాయ్ ....

తూరుపు ముగింట్లో ఉషః కన్య దిద్దిన సిందూరపు రంగు రంగవల్లులు...!!

మెల్లగా అట్నుంచి ఇటు తిరిగి పడుకు న్నాడు సిద్ధు...

రాత్రి డాక్టరిచ్చిన ఇంజెక్షను మత్తుతెర వాణ్ణింకా వొదిల్నట్టు లేదు... దీక్షగా సిద్ధూకేసి చూస్తున్న మూర్తిగార్లో... వెయ్యి. ... ఊహు... లక్షభావాలు?

భావాల్తో పోటీ పడ్తూ భయాలు...

"ఈ దెబ్బయిఏళ్ళ వోడుబోయిన నావకి చుక్కానివి నువ్వేరా సిద్ధూ.... ఎలా తీసుకువెళ్తావో... ఈ జీవన సాగరాన్ని ఎలా దాటిస్తావో..." అనే లాంటి కొన్ని భావాల్లో ఇదొకటైతే—

"సిద్ధూ! చావడం చాతకాక బ్రతుకీడిస్తున్న నాకు కడుపున బుట్టిన ఋణాన్ని నీ వంటిరి జీవితానికి తోడుగా మనవణ్ణే నీకు బహుమతిస్తూ తీర్చుకుంటున్నాను. నాన్నా..

అంటూ ప్రపంచాన్నుంచే సెలవు తీసుకుందిరా మీ అమ్మ. అలాంటి నీకేమో ఏ లక్షాధికారులకో... అదీ వెయ్యిలో ఏ ఒక్కడికో రావాల్సిన భయంకరమైన ఈ గుండె వ్యాధి... ఎలారా?

బ్రతుకు భయం.. నాకు!

నీకు బ్రతకు భయంతో పాటు చావు భయం కూడా!! తలుపుపై మునివేళ్ళతో చేసిన చప్పుడు...

ఉలిక్కిపడి సిద్ధు మీదినుంచి దృష్టి మరుల్చుకొని... తలుపు తీశారు మూర్తిగారు. సిస్టర్ చేతిలో ట్రే. ట్రేలో బి.పి మీటరు... ఎట్సెట్రా...!

సిస్టర్ మౌనంగా లోపలికొచ్చి, బి.పి.మీటరు సిద్ధూకి తగిలించి రీడింగ్ చూస్తోంది..

"ఏమ్మా! ఇవ్వాళ తెలిసిపోతుందా.. బాబుకి ఆపరేషన్ అవసరం అయ్యేది

లేవిది?"

"అవునండీ....! ఇవ్వాళ రిపోర్ట్స్ వస్తాయి... మిమ్మల్నోంచి డాక్టరుగారు కలుస్తారు..."

"డాక్టర్...?!"

"ఆ... డాక్టర్ కన్నయ్యగారు...!"

"కన్నయ్య డాక్టరు గారంటే... ఎత్తుగా... తెల్లగా..." హఠాత్తుగా చిత్రమైన వణుకు మూర్తిగారి గొంతులో. .

"అవునాయనే...!"

కేసు షీటు మీద టైము, టెంపరేచరు, బి.పి. రీడింగులు నోట్‌చేసి, తలుపు దగ్గరికిలాగి మెత్తగా వడిచి వెళ్ళిపోయింది సిస్టర్.

ఇంకా పూర్తిగా మెలుకువలోనే రాలేదు.. సిద్దు.

కిటికీ దగ్గరకొచ్చి... దూరంగా తెల్లగా మైనపుముద్దల్లా కదిలిపోతూన్న మేఘాల్ని చూస్తున్నారు మూర్తిగారు. ఎంతో ప్రశాంతత నిన్పాల్సిన దృశ్యాన్ని చూస్తున్నా... గుండెల్నిండా ఆదోలాంటి టెన్షన్.

"డాక్టరు కన్నయ్య...! కన్నయ్య డాక్టర్...?!"

కన్నయ్యా... కన్నా... కన్నా...

తనలో తనే కలవరిస్తున్నట్టుమకుంటు న్నారు మూర్తిగారు. మళ్ళీ డైరీ తెరిచి ఆ అయిదారు — పేజీల్ని... మళ్ళీ... మళ్ళీ... చదివారు...

ఒక్కసారి కాదు.. పదిసార్లు...

అవ్వేమాటలు... .

అదే విషయం...!!

అయితే ఆ కన్నా... ఈ డాక్టర్ కన్నయ్యా...?!

"తాతయ్యా....?" నీరసంగా సిద్దు పిలుపు. కిటికీ దగ్గర్నుంచి చప్పున వెనుదిరిగి మంచం వైపొచ్చారు... మూర్తిగారు..." ఏం నాన్నా... లేచావా..." అంటూ.

నిండా పదేళ్ళు లేవు. గాల్లో రెప —రెప లాడుతున్న దీపం గుర్తొస్తుంటుంది సిద్దూని చూస్తూంటే... మూర్తిగారికే కాదు... ఎవరికైనా...!

అవసరం అవ్వబోయే ఆపరేషన్ ఈ దీపాన్ని నిలుపుతుందో....

అసలు ఆపరేషన్ అవసరం లేకుండానే దీపం వెలుగుతుందో...!?

మళ్ళీ నిద్రలోకి జారిపోయాడు సిద్దు.

మంచం ప్రక్కన స్టూలు మీద కూర్చునే సిద్దూ తలనిమురుతోన్నారు మూర్తిగారు. కానీ, మనస్సు... మనస్సుకే మహా



## పోస్ట్‌మార్టమ్

ఆపరేషన్ బల్లపై పడుకున్న పేషెంట్ డాక్టర్‌తో "డాక్టర్! ఎవరికో పోస్ట్‌మార్టమ్‌కి ఏర్పాటుచేస్తున్నట్లున్నారేమిటి?"

"ఇంకెవరికీ నీకే!" జవాబిచ్చాడు డాక్టర్.

—జి.రమేష్‌బాబు (వత్తిపాడు)

అ(తంగా ఉంది...!

అప్పటి కన్నయ్యా... ఇవ్వాల్టి హార్ట్ స్పెష లిస్టు డాక్టర్ కన్నయ్య అంటే... అదీ... ముప్ఫయి పంవత్సరాల (కితం కనిపించకుం డాపోయిన కన్నా ని అంటే... క్షణం ఆలస్యాన్ని కూడా భరించలేనంటోంది మనస్సు!

అందుకే కాబోలు... వాలుగెదు రోజు ల్నుంచి డాక్టరు...

ఊహూ... కన్నా చూపుల్లో మార్పు....

ఆనాటి కన్నా చూపుల్లోని గౌరవం... (పేమ...!!

"పిచ్చికన్నా....! డైరీ మాయించి నువ్వే కన్నానని నిరూపించాల(టా...?! 'మాస్టా రూ...' అని ఒక్క పిలుపు పిలిస్తే తెలిసిపోదూ! వెయ్యి గొంతుల్లో నీదో గొంతైనా — నీ పిలుపు నా హృదయాంత రాల్లోని మమతని తట్టి లేపేస్తుందిరా...!"

చిన్నగా...

తృప్తిగా...

మహానందగా... ఓ నవ్వు కదిలించి మూర్తిగారి పెదవులపైనుంచి... కుష్కించి న చెంపలపైకి! వెలుగు తెరలా కమ్మేసిందా నవ్వు మూర్తిగారి మొహాన్ని...!!

మెల్ల — మెల్లగా హాస్పిటల్లో నిశ్శబ్దం దూరదూరంగా కదిలిపోయి... ఒ.పి. లోం చి పేషెంట్ల అరుపులు — జనరల్ వార్డులోంచి మూలుగులు — స్పెపర్ల కసుర్లు — నర్సుల విసుర్లు గాల్లోంచి తేలితేలి వస్తున్నాయ్ ...!

ఏడున్నరైపోయింది టైం! రోజూ ఈపాటి కి శుభ్రంగా మొహం కడుక్కుని ఇదే కిటికీలోంచి దూరంగా కనిపించే పూలమొ క్కలపై ఎగిరే సీతాకోక చిలకల్ని చూస్తూ... చిక్కని కాఫీ తాగే సమయం! అలాంటిదివ్వా ళ... కాఫీ...

ఊహూ...

కనీసం మొహం కడుక్కోవడానికెళ్ళడా నికి కూడా మనసొప్పడంలేదు. ఏ క్షణంలోనై నా కన్నయ్య రావొచ్చు... అనే ఆరాటం! అందుకే అలాగే కూర్చున్నారు మూర్తిగారు. ఒకదాని వెంట్రొకటిగా ఏవో జ్ఞాపకాలు...

కన్నయ్యకి సంబంధించిన సందేహాలు.

మరి అలాంటి సందేహమే...

"సిదు హాస్టల్లోంచి వెటుపోయినట్టు...? ఎక్కడ చదివి డాక్టరయ్యాడు...?!"

ఆలోచనని నిరగ్గొడుతూ... తలుపు మీద చప్పుడు

గబ—గబా వెళ్ళి తలుపు తీశారు మూర్తిగారు.

ఎదురుగా కన్నయ్య... డాక్టర్ కన్నయ్య —!!

నిలువెత్తు తెల్లని మనిషి...

మొహం నిండా పల్లని చిర్నవ్వు...

ఆ చిర్నవ్వు నిండా వెలుగే... ఆ వెలుగునిండా విజ్ఞానమే! అలాగే నిలబడిపో యిన మూర్తిగారు చప్పున పోల్చుకోలేకపో యారు. ఆనాటి కన్నాని — ఇవ్వాల్టి డాక్టర్ కన్నయ్యగా...

ఎలా... ఎలా...??

కానీ, కన్నయ్య నవ్వులోనూ... కళ్ళలోం చి ఉప్పొంగే (పేమలోనూ కన్నాని చూస్తే..

కన్నా... ఏ!

ఒకదానితో ఒకటిగా ముప్పిరిగొన్న భావాల్ని పిలుపుగా చేసుకుని అతికష్టంగా గొంతు పెగుల్చుకున్నారు మూర్తిగారు. "కన్నా..." అంటూ.

"అవును మాస్టారు... నేను కన్నానే... మీ కన్నానే మాస్టారు..."

డాక్టర్ కన్నయ్య కళ్ళలోంచి చిప్పిల్లుతొన్న కన్నీళ్ళు....! ఎంత గుండెని నియంత్రించి, నిర్దేశించే డాక్టర్ అయినా మనిషేగా... అందుకే కాబోలు ఆ కన్నీళ్ళు?!

ఇంక ఆపుకోలేకపోయారు... మూర్తిగారు, పొంగుకొస్తున్న వాత్సల్యం శుష్కించిన చేతుల్లోకి ఝుర ఝురా పాకిపోయి చుట్టేశాయి... కన్నయ్యని..

"ఇన్నాళ్ళూ... ఇన్నేళ్ళూ... ఎక్కడున్నావురా...?" అనుక్షణమూ గుండెగదుల్లో మారుమ్రోగుతున్న పలవరింతలా మెల్లగా అంటున్నారు. మూర్తిగారు.

"ఇంత హఠాత్తుగా మీరు గుర్తుపడతారో లేదో అని డైరీ ఇచ్చాను మాస్టారు..." మెల్లగా మూర్తిగారి చేతుల మధ్య నుంచి విడివడుతూ అన్నాడు కన్నయ్య.

" పిచ్చి... నా పిచ్చి..." నవ్వుతూనే గదిలోకొచ్చారు ఇద్దరునూ!

"ఈ బాబు...?!" సిద్ధూని చూస్తూ అడిగాడు కన్నయ్య.

"స్వప్న... స్వప్న కొడుకురా...!"

"స్వప్న కొడుకా... ఏదీ రోజా రాదేం?'

"హు... అదో చెదిరిపోయిన స్వప్నం... కరిగిపోయిన కల... దాని జీవితం నో పీడకలలా ముగిసిపోయింది కన్నయ్యా."

"ఏమైంది మాస్టారూ...?"

"సగటు ఆడపిల్ల కష్టాల ముగింపే దాని జీవితానికీనూ! పెళ్ళయ్యింది. అప్పుడు మంచివాడనే అనుకున్నాను. కానీ, అనుభవించేది స్వప్నకాదూ... దానికి తెలిసిపోయింది అతను భయంకరమైన శాడిస్టు అని.

## ఈట్స్ క్రేజ్!



సాహిత్య రంగంలో చిరంజీవులుగా వెలుగొందుతున్న వారిలో ఐర్లండ్‌కు చెందిన విలియమ్ బట్లర్ ఈట్స్ ఒకరు! ఆయనకు 1923వ సంవత్సరపు సాహిత్యపు నోబెల్ బహుమానం లభించింది! ఆయన భౌతికంగా తనువు చాలించినా ఆయన వ్రాసిన గ్రంథాలు మాత్రం ఇప్పటికీ ఫ్రెష్‌గానే ఉంటాయి. ఆయన చేతి వ్రాతతో ఉన్న ఓ నోట్ పుస్తకాన్ని ఓ వ్యక్తి ఈమధ్యన లండన్‌లో వేలం వేశాడు. లండన్‌కు చెందిన లయన్ అనే సాహితీ పోషకుడు దాన్ని 1,98,000 పౌండ్లకు (69 లక్షల 30 వేల రూపాయలు) కొన్నాడు! చూశారా మరి! ఈట్స్ అంటే ఇంకా ఎంత క్రేజో!

—జూపిటర్

అంతే... పిచ్చిపిల్ల భరించలేకపోయింది. పిల్లే వాకిచ్చి.. చాలా త్వరగా విశ్రమించింది. ఇంక ఒంటరి జీవితంలో....''

కన్నయ్య దెబ్బతగిలిన వాడిలా చూస్తూ, మూర్తిగారి మాట పూర్తికాకముందే...

ఒంటరిగానా... అమ్మ... అమ్మగారూ. ..?''

చిన్నగా నవ్వారు మూర్తిగారు... ఆ నవ్వులో జీవంలేదు. అసలది నవ్వుకాదు. శుష్కించిన పెదవులపై నో పేలవమైన కదలిక అంతే!

ఇది మరో విషాదమా.. అనుకోనంటే — ఇంకో విషయం... మన్నింట్లోంచి వెళ్ళిపోయాక అమ్మకి హఠాత్తుగా పక్షవాతం. అయినా పదేళ్ళు పట్లేదు. ఆ తర్వాత తనెక్కువ కాలం బ్రతలేకపోయింది. ఏ అర్భకపు తల్లిగుండె మాత్రం దిటువు చేసుకుంటుంది? కూతురి కాపురం కూలి పోవడమే కాదు. విలువైనత్తు బిడ్డ బ్రతుకు బూడిద చేసుకుంటే... ఆ షాక్... ఆ షాక్...''మిగిలిపోయిన చివరి మాటని చెప్పనియ్యలేదు మూర్తిగార్ని పొంగుకొస్తున్న దుఃఖం. కుడిచెయ్యి గాల్లోకెత్తి సైగ చేసి చెప్పారు. మౌనంగా తలొంచుకున్నాడు... కన్నయ్య.

* * * * *

సాయంత్రం అరయ్యిపోతోంది... సిద్ధూ కూర్చున్న వీల్‌చైర్‌ని మెల్లగా ముందుకు తోస్తున్నాడు కన్నయ్య... లాన్‌వెంట సిమెంట్ పేవ్‌మెంట్‌పై! శంకరం చెప్పే మాటలు వింటూ హేండ్‌స్టిక్ సాయంతో మెల్లగా నడుస్తున్నాడు మూర్తిగారు.

''అవును మాస్టారూ...! అప్పుడేదో ఆవేశం. నా ఉనికి మీకు ఆర్థికంగా బరువు అవుతుందేమో... నా విశ్రమణ తిరిగి మిమ్మల్ని మీ కుటుంబంతో సన్నిహితాన్ని పెంచుతుందేమోనని. అందుకే కాలేజీలో టిసి తీసుకుని హైదరాబాద్ వచ్చేశాను. ఎక్కడైనా స్కాలర్‌షిప్ వస్తుంది... చదువుకి దిగుల్లేదు. మా కులానికి రాజభోగాలు ఏర్పాటుచేస్తోంది ప్రభుత్వం, ఆ అవకాశాల్ని వినియోగించుకున్నాను. మీ కలల్ని నిజం చేస్తూ మెడిసన్‌లో సీటు తెచ్చుకున్నాను. అయిదు సంవత్సరాలు అయ్యిపోయాక డాక్టర్‌గా మిమ్మల్ని కలుద్దామని చాలా ఉత్తరాలు వ్రాశాను.. కానీ, ఎప్పటికో తెలిసింది... మీరా ఊర్నించి వెళ్ళిపోయి అప్పటికే చాలాకాలం అయిందని. అప్పటినుంచి జరుగుతున్న అన్వేషణ ఇప్పటికి సక్సెస్ అయింది మాస్టారూ...''

వీల్‌చైర్ ఆపి తన కళ్ళలోకి ఆరాధనగా చూస్తున్న కన్నయ్యను చూస్తుంటే విభ్రాంతిగా ఉంది మూర్తిగారికి. చైర్‌లోంచి సిద్ధూని లాన్‌లోకి పంపారు. అక్కడ సిమెంటు బెంచీ మీద కూర్చున్నారు మూర్తిగారు కన్నయ్య. మూర్తిగారికి మాటలు రావడంలేదు... మనస్సంతా అనంత ఉద్వేగపు హేలతో నిండిపోయిన అనుభూతి.

''మాస్టారు... మీకో విషయం చెప్పాలి.. ''

''చెప్పు... కన్నా...!''

''సిద్ధూకి ఆపరేషన్ తప్పడంలేదు. మధ్యాహ్నం Tests results పైనలైజ్

అయ్యాయి...'' అప్పుడు... అప్పుడు జ్ఞాపకం వచ్చింది మూర్తిగారికి... ఇవ్వాళే సిద్ధూ ఆపరేషన్ విషయం తెలిపిపోతుందనే విషయం. కానీ, కన్నయ్య కలిసిన సంతోషం లో ఆ విషయమే మర్చిపోయారు. తిరిగి హఠాత్తుగా ఈ విషయం విన్న తర్వాత ... శరీరంలో ముఖ్యమైన అవయవం చల్ల. బడుతున్న ఫీలింగ్! కన్నయ్యా మళ్ళీ మాట్లాడుతూ...

''మాష్టారు మీకు జ్ఞాపకం ఉందా, నన్ను మొదటిసారి ఇంటికి తీసుకు వచ్చినప్పుడుగా ని... ఉంచుకున్న రెండు మూడు సంవత్స రాల్లోగాని ఎన్నెన్నో సారులు మీరన్నమాట.. .?! ఆ శ్లోకం...?!

నిజంగా దాని అర్థం అప్పుడు నాకు తెలీదు. ఇప్పుడు తెలవడమే కాదు.... కర్తవ్యాన్ని హెచ్చరిస్తోంది...


ధర్మాన్ని ఆచరించడం కష్టం అయినా... అధర్మఫలం స్వయంగా చూస్తూ కూడా మనస్సుని అధర్మంవైపు మళ్ళించగూడదట.

అవును మాష్టారు...? ఇదే కదూ మీరానేళ ఆచరించిందీ... నాకు చెప్పిందీ నూ? ఎవ్వరూ లేని అనాథని... అందరికంట ఓ ఎక్కువగా చూసి అమ్మా, నాన్నలా నా జీవితానికి రక్షణే కాదు భవిష్యత్తుకు మార్గాన్ని చూపించారు. మీ కలలు నిజం అయ్యాయి. నేను డాక్టర్నయ్యాను.. అన్నీ బానున్నాయ్... అప్పుడు నాకు తల్లిదండ్రు లెంత అవసరమో... ఇప్పుడు మీకు బిడ్డలూ అంతే అవసరం!

నేను మీ కొడుకునే మాష్టారూ... మీరేం దిగులుపడవద్దు. నా ఇల్లు మీది. నీ జీవితం మీరు ప్రేమతో పెట్టిన భిక్ష! సిద్ధూ ఆపరేషనూ... భవిష్యత్తూ అన్నీ నా బాధ్యతలు...''

ఎప్పటి అనాథ కన్నయ్యా... ఎప్పటి తన భవిష్యత్తు సమస్య?'' మెల్లగా మాష్టారి రెండు చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుని కళ్ళకు హద్దుకుంటున్నాడు... కన్నయ్య.

''దయచేసి నా అభ్యర్థనను తిరస్కరించ



'బోకండి మాస్టారూ..." అంటూ.

ఆ దృశ్యాన్ని చూస్తున్న మాస్టారి కళ్ళల్లో... ఆనందాశ్రువులు నిండిపోయాయి. చిన్న ధర్మం... దాన్లో ఇమిడివున్న అతిచిన్న ధర్మమాత్రం... ఆ ధర్మమాత్రపు విత్తనం మొలకెత్తి పెరిగి... చెట్టయి... మానై నాకే నీడనిస్తుందా? మాస్టారి మనసులో సంతోషం పురివిప్పి నాట్యం చేస్తోంది. ఆయన సంతోషానికి అసలు కారణం ధర్మం, దయ గాలీ నీళ్ళుగా చేసుకొని పెరిగి చెట్టు పుష్పించి ఫలిస్తోంది.

ఒక మనిషి బ్రతకు భయాన్ని...


మరో పసిబిడ్డ బ్రతుకు భయంతోపాటు చావు భయాన్ని తరిమివేసి ఆప్యాయంగా గుండెల్లో దాచుకుంటున్నాడు.

ధర్మాన్ని మనం రక్షిస్తే... ధర్మం మనల్ని రక్షిస్తుందట... ఇది అరుదైన సంఘటన కావొచ్చు...

అపూరూపమైన సంఘటన కావచ్చు...

కానీ....

అసహజమైన సంఘటన మాత్రం కాదు!!



మడిపడుగ శ్రీకాంత్ ఆనంద్ (సికింద్రాబాద్)